క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ సీజ్


పోలీస్ స్టేషన్‌లో ఇసుక ట్రాక్టర్

మునగపాక: ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. ప్రధాన రహదారిపై ఎటువంటి రికార్డులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ వద్ద సరైన ఆధారాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఆలీ తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణపై అవగాహన


మాట్లాడుతున్న తిమ్మరాజుపేట వీఆర్వో రమేష్

మునగపాక: ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీఆర్వో రమేష్ కోరారు.మండలంలోని తిమ్మరాజుపేట సచివాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు లిస్టులో తప్పులు ఉంటే వాటిని సరి చేస్తామన్నారు. అర్హులైన వారికి ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు భీమిశెట్టి ఉమాశంకర్, కాంగ్రెసుల జగన్, భీమరశెట్టి శ్రీనివాసరావు,విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష

మునగపాక: మండలంలోని అరబుపాలెం,ఒంపోలు సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని, అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు

పూడిమడకలో ...

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలం పూడిమడక సచివాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్పంచ్ చేపల సుహాసిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు రాజు,డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మపాల్గొంటారని చెప్పారు.

కూలిన రక్షణ గోడ


గోడ కూలిన ప్రాంతం

మునగపాక: స్థానిక సంతబయిల భవితస్కూల్ ఆవరణలోని ప్రహరీగోడతో పాటు బాత్‌రూమ్ కూలిపోయింది. పిల్లలు ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. భవిత స్కూల్ పక్కనే శీలప్పన్న చెరువు ఉంది. సుందరీకరణలో భాగంగా చెరువును శుభ్రం చేసే క్రమంలో భవిత స్కూల్‌కు ఆనుకొని ఉన్న రక్షణగోడ కిందభాగం దెబ్బతింది. చెరువులోకి నీరు భారీగా చేరడంతో గోడ, బాత్‌రూమ్ కూలిపోయాయి. మున్ముందు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సర్పంచ్ దిమ్మల అప్పారావు చర్యలు చేపట్టారు.

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి


కొత్తపట్నంలో సమావేశమైన ధార్మిక కమిటీ సభ్యులు

రాంబిల్లి: సంస్కృతి, సంప్రదాయాలను అందరూ పరిరక్షించాలని సమరసత ఫౌండేషన్ డివిజన్ కన్వీనర్ కె. అప్పారావు, రాంబిల్లి మండల కన్వీనర్ పప్పల నూకన్నదొర అన్నారు. కొత్తపట్నంలో శుక్రవారం ధార్మిక కమిటీ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, భజనలు, కోలాటాలు, ఆలయాల్లో సామూహిక హారతి వంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నూకన్నదొర మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణకు అందరూ తోడ్పాటునందించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు


పెనుగొల్లులో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎమ్మెల్యే కన్నబాబు రాజు

యలమంచిలి: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు ప్రజల్ని దోచుకున్నాయని, సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కుల మత,వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందుతున్నాయని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు. మండలంలోని లైనుకొత్తూరు గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపీపీ బోదెపు గోవింద్ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారని చెప్పారు.సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా పథకాలు అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకుని లబ్ధిపొందాలని సూచించారు. ఈ సందర్భంగా 1,114 ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్టు అధికారలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, లైను కొత్తూరు సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, వైఎస్సార్‌సీపీ యలమంచిలి పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, తహసీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, మండల పరిపాలనాధికారి ప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ దీపిక, వైఎస్సార్ సీపీ నాయకుడు సేనాపతి రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి :
ఎమ్మెల్యే బాబూరావు

ఎస్.రాయవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు.పెనుగొల్లులో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకుకుల,ఆదాయధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పెట్టుగోళ్లపల్లిలో ఎంపీడీవో బృందం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, పెనుగొల్లు సర్పంచ్ ఉద్దండం నాగశ్రీదేవి,వైఎస్సార్ సీపీ నాయకులు ఉద్దండం సూర్యనారాయణ, ఇంద్రకంటి బాబి,వియ్యపు కనకారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయం

గడప గడపకు మనప్రభుత్వంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు


కందిపూడిలో లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట: గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని కందిపూడి, చిన కందిపూడి గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కందిపూడి గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. గ్రామ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాల మంజూరుకు అనువైన స్థలాలను పరిశీలించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. పథకాలు అందని అర్హులైన వారు జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. చిన కందిపూడిలో ప్రతి గడపకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. డ్రైనేజీలు నిర్మించాలని గ్రామంలో పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం సంక్షేమ పథకాల బ్రోచర్లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పాయకరావుపేట పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దేవవరపు రాజేష్, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, సర్పంచ్ పందిరి స్వరాజ్యం, పార్టీ సీనియర్ నాయకులు దేవవరపు సూర్యచక్రం, పందిరి ధర్మాజీ, మేడిశెట్టి రామగోవిందు, గుజ్జు గోవిందరావు, కలిదిండి సతీష్ రాజు, ఎంపీడీవో ఎ.సాంబశివరావు, తహసీల్దార్ కె.జయప్రకాష్, పలు శాఖల అధికారులు రాజుబాబు, పి.విజేయుడు, బి.కచేరీ, కళ్యాణ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

29న మండల సర్వసభ్య సమావేశం

రాంబిల్లి : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న నిర్వహించనున్నట్టు స్థానిక ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు తెలిపారు. ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ జి.శిరీష అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడిగా శీరం


శీరం నర్సింహమూర్తిని అభినందిస్తున్న గుడివాడ అమర్‌నాథ్, గొల్ల బాబూరావు

నక్కపల్లి: వైఎస్సార్‌సీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడిగా శీరం నర్సింహమూర్తి నియమితులయ్యారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్సన్ హాలులో శుక్రవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఈ విషయాన్ని ప్రకటించారు. మండలంలో సారిపల్లిపాలెంకు చెందిన నర్సింహమూర్తి పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే గొల్ల బాబూరావులు నర్సింహమూర్తిని అభినందించారు. పార్టీ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించేందుకు కృషి చేసిన వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, మంత్రిఅమర్‌నాథ్, ఎమ్మెల్యే గొల్లబాబూరావు,వ్యవసాయ సలహా మండలి చైర్మన చిక్కాలరామారావులకు నర్సింహమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు యలమంచిలి తాతాబాబు, సురకాసుల గోవింద్, బొల్లెం బాబ్జి, శేషరత్నం, వియ్యపు శ్రీను, నాగ అప్పలరాజు, మునలయ్య, నాగేషు హర్షం వ్యక్తం చేశారు.

త్వరితగతిన భవన నిర్మాణాలు

జెడ్పీ డీప్యూటీ సీఈవో సత్యనారాయణ


ఏటికొప్పాకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలిస్తున్న సత్యనారాయణ

యలమంచిలి: భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ డీప్యూటీ సీఈవో డి.సత్యనారాయణ అన్నారు. మండలంలో ఏటికొప్పాకలో రూ.6 లక్షల జెడ్పీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ కాంపౌండ్ వాల్, మరికొన్ని ప్రజా అవసరాల భవనాల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న సచివాలయంలో మౌలిక వసతులపై స్థానిక మండల పరిషత్ అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించారు.అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతులపై స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం లక్కబొమ్మల సొసైటీని సందర్శించి, కళాకారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి ప్రసాదరావు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి సోమశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకుడు సేనాపతి రాము తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం

ఏపీ ఎఫ్‌యూఐడీసీ డైరెక్టర్ వీసం


రేబాకలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న వీసం రామకృష్ణ


యండపల్లిలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ప్రత్యేకాధికారి ఉదయశ్రీ


అరబుపాలెంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ బుజ్జి


శ్రీరాంపురంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీడీవో సాంబశివరావు

నక్కపల్లి: రాష్ట్రంలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన చూసి ప్రతిపక్షపార్టీల్లో వణుకుపుడుతోందని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ అన్నారు. రేబాక, గుల్లిపాడు, ఉపమాకల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు సీఎంకు వస్తున్న జనాదరణ చూసి టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలపై చౌక బారు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2024లో మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనన్నారు. డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం,వైస్ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో సీతారామరాజు, డీటీ నీరజ, ఈవోపీఆర్‌డీ వెంకటనారాయణ, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, కోమర్తి చిట్టిబాబు,కె. శ్రీను,ఎంపీటీసీలు కాసుబాబు, కొల్నాటి బుజ్జి, దేవుళ్లు, జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాపారావు,పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి యలమంచిలి తాతబాబు, సీనియర్‌నాయకుడు శీరం నర్సింహమూర్తి,ఏజులు రాజు, కృష్ణ,జేసీఎస్ కన్వీనర్ వియ్యపు శ్రీను పాల్గొన్నారు.

కోటవురట్ల: జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామని మండల ప్రత్యేకాధికారి ఉదయశ్రీ తెలిపారు. యండపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, రైతులు ఇబ్బంది పడకూడదనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీవిశ్వనాథ రావు, డీటీ సోమశేఖర్, ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ పావని పాల్గొన్నారు.

మునగపాక: జగనన్న సురక్ష ద్వారా సమస్యలు పరిష్కారమవుతున్నాయని అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు,ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జిలు తెలిపారు. అరబుపాలెం సచివాలయంలో శుక్రవారం వలంటీర్లు, గృహ సారథులు,కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాయకరావుపేట: శ్రీరాంపురంలో ఎంపీడీవో బృందం, పాల్మన్‌పేటలో తహసీల్దార్ బృందం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించాయి. శ్రీరాంపురంలో ఎంపీడీవో ఎ.సాంబశివరావు, డీటీ కె.నూకరాజు, పాల్మన్‌పేటలో సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, తహసీల్దార్ కె.జయప్రకాష్‌లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఈవోఆర్‌డీ వై.వి. సత్యనారాయణ, మండల కన్వీనర్ బొలిశెట్టి శెట్టి పాల్గొన్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ


విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేస్తున్న నాయకులు

ఎస్.రాయవరం: పెట్టుగోళ్ల మాజీ ఎంపీటీసీ దివంగత కొప్పిశెట్టి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు 120 వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వియ్యపు వరహాలరావు, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఏసుబాబు,మాజీ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు కళావతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు బియ్యం పంపిణీ


మహిళలకు బియ్యం పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

అనకాపల్లి రూరల్: భారత వికాస పరిషత్ అనకాపల్లి శాఖ అధ్యక్షుడు ఎ.రాము ఆధ్వర్యంలో తుమ్మపాల గ్రంథాలయం వద్ద శుక్రవారం 50 మంది నిరుపేద మహిళలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. పేదలకు సహాయపడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి ఎస్ఏబీ వర్మ, కోశాధికారి దాడి శివరాము, పిళ్లా నిర్మల, వై.కేశవరావు, దాట్ల రాఘవరావు, ఎస్.కాళిదాసు, శేషగిరిరావు, మూర్తి, గోపాలరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లును పరిశీలించిన జేసీ


రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న జేసీ జాహ్నవి

పాయకరావుపేట: మండలంలోని పీఎల్ పురం గ్రామ పరిధిలో గల వెంకట పద్మ రైస్ మిల్లును జేసీ జాహ్నవి శక్రవారం పరిశీలించారు. మిల్లుకు సంబంధించిన రికార్డులను, విద్యుత్ బిల్లులను పరిశీలించారు. తహసీల్దార్ కె.జయప్రకాష్, స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

ఎస్.రాయవరం: నక్కపల్లి సర్కిల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అప్పన్నను శుక్రవారం జెడ్పీటీసీ కాకర దేవి తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్డురోడ్డు జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని పరిష్కరించాలన్నారు. సమతా సైనిక్‌దళ్ అధ్యక్షుడు గారా ప్రకాష్, ఎస్.రాయవరం ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, కాకర అప్పారావు, బి.శ్రీను, రమణ, చంటి, కృష్ణ పాల్గొన్నారు.

కలుపు నిర్మూలిస్తే గెలుపు

ఖరీఫ్ సీజన్ ఊపందుకుంది. వరి సాగులో నారు మడులకు అనుకూల సమయమిదే. వెద పద్ధతిలో సాగు చేసేవారికి నారు పోయాల్సిన పనిలేదు. నీటి వసతి ఉన్న చోట, దమ్ము పెట్టాలనుకునేవారికి నారు మడి నుంచే సస్య రక్షణ చర్యలు తప్పనిసరి. విత్తన శుద్ధి నుంచి కలుపు యాజమాన్యం వరకు నారుమడుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సాయపడుతున్నారు.

- సస్య రక్షణ, కలుపు యాజమాన్యంపై అవగాహన
- డివిజన్‌లో 61 శాతం, మండలంలో 80 శాతం నారు పోత

సబ్ డివిజన్‌లో వరి నారు సాగు

మండలం	నారు సాగు శాతం
అనకాపల్లి	80
కశింకోట	60
మునగపాక	45
సబ్బవరం	70
పరవాడ	50


తుమ్మపాల సమీపంలో వరి నారుమడులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అనకాపల్లి రూరల్: బోర్ల సదుపాయం ఉన్న పొలాలతో పాటు అడపా దడపా ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు ఖరీఫ్ వరి నారుమడులకు శ్రీకారం చుడుతున్నారు. అధిక దిగుబడులు సాధించేలా రైతులు ఈ తరుణంలోనే ఆరోగ్యకరమైన నారు పెంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. నారుమడులు, కలుపు యాజమాన్యం, సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన పెంచుతున్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి నారుమడులను పరిశీలించి, రైతులకు ప్రత్యక్షంగా నారుమడుల వద్దే కలుపు యాజమాన్య పద్ధతులను వివరిస్తున్నారు.

నారుమడి తయారీ విధానం

నారుమడికి ఎంచుకున్న నేల సారవంతంగా ఉండాలి. ఇది పొలానికి ఎప్పుడూ మెరకలో ఉండాలి. వీలైనంత వరకూ పల్లపు ప్రాంతం ఎంచుకోరాదు. ఎకరం పొలానికి 3 సెంట్ల నారుమడి తయారుచేసుకోవాలి. పది పన్నెండు రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ము, చదును చేసి, నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా గాడి తీసుకోవాలి. ఆఖరి దుక్కిలో వీలైనంత వరకూ బాగా చివికిన సేంద్రీయ ఎరువులు వేసి కలియ దున్నుకోవాలి. కలుపు లేకుండా చూసుకోవాలి. దీంతో వేరు వ్యవస్థ దృఢంగా, నారు తీసేటప్పుడు తెగిపోకుండా ఉంటుంది.


చెరకాంలో సాగులో ఉన్న వరి నారుమడి

విత్తన శుద్ధి తప్పనిసరి

ఎకరం విస్తీర్ణానికి 15 కేజీల నాణ్యమైన విత్తనాలు సరిపోతాయి. విత్తే ముందు విధిగా విత్తన శుద్ధి చేయాలి. కిలో విత్తనానికి కార్బండిజమ్ 25 శాతం, మాంకోజెడ్ 50 శాతం, మిశ్రమ శిలీంద్రనాశని 2 గ్రాములు తీసుకుని, లీటరు నీటిలో కరిగించి విత్తనాలకు పట్టించాలి. ఈ విత్తనాలను 36 గంటలు నానబెట్టి, 24 గంటలు మడికట్టి, కోర వచ్చిన తర్వాత సాయంత్రం పూట నారు మడి నిండా నీరు పెట్టి సెంటుకు 5 కిలోల చొప్పున వెదజల్లాలి. 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని, కిలో భాస్వరం, కిలో పొటాష్ ఎరువులు దుక్కిలో వేయాలి. విత్తిన పది రోజులకు, 17 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వేయాలి. బదులుగా మోనోక్రోటోఫాస్ 361 ఎస్ఎల్-16 మి.లీ. లేదా క్లోరోపైరిఫాస్ 20/ఇసి 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయొచ్చు.

కలుపుతో పంటకు నష్టం

సబ్ డివిజన్‌లో ఈ సీజన్లో మొత్తం 6,587 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. విత్తనం వేసింది మొదలుకుని రైతును బాధించే సమస్య కలుపు. సకాలంలో కలుపు యాజమాన్య చర్యలు చేపట్టకపోవడం వలన ఏటా 25-30 శాతం పంట నష్టం వాటిల్లుతోందని అంచనా. కలుపు వలన పంట దిగుబడి, నాణ్యత తగ్గి, పోషక పదార్థాల నష్టం, పెట్టుబడి ఖర్చు పెరుగుదల వంటివి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కలుపు పెరుగుదలకు వేసవిలో లోతు దుక్కులు చేయకపోవడం, పైరు, కలుపు ఒకేసారి మొలకెత్తడం, పంట కన్నా కలుపు పెరుగుదల వేగంగా ఉండటం, తేమ శాతం అధికమవడం, సరైన ఎరువుల యాజమాన్యం పాటించకపోవడం కారణాలుగా వ్యవసాయాధికారులు చెప్తున్నారు.

నారు మడులకు అనుకూలం



ప్రస్తుతం వాతావరణం చల్లబడి సాగుకు అనుకూలంగా ఉన్నందున రైతులు త్వరగా నారుమడులు వేసుకోవాలి. ఇప్పటికే బోర్ల సదుపాయం ఉన్న రైతులంతా నారు మడులను వేశారు. వారం రోజులుగా కొద్దిపాటి వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వేసిన నారుమడులకు జీవం వచ్చింది. సరైన కలుపు యాజమాన్యం చేపడితే నారు ఆరోగ్యంగా ఎదుగుతుంది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకునే వరి రకాన్ని సాగు చేయడం మంచిది. రైతులకు ఎల్లవేళలా సలహాలు అందిస్తున్నాం

– ఎం.రామారావు,
ఏడీఏ, అనకాపల్లి సబ్‌డివిజన్